# పత్రిక ప్రకటన

యస్.సి. కార్పొరేషన్, నిర్మల్ జిల్లా ఆద్వర్యంలో యస్.సి. యువతకు వివిధ కోర్సులకు అయిదవ తరగతి నుండి డిగ్రీ వరకు విద్యార్హత కలిగిన వారు, దరఖాస్తు చేసుకోవటము మరియు వారు ఎంచుకున్న శిక్షణ పై అవగాహన కల్పించుటకు గాను. **తేది 14-08-2018 న దివ్య గార్డెన్ లో ఉదయం గం. 9.30 నుండి సాయంత్రము గం. 5.00 ల వరకు** వివిధ కోర్సుల పై అవగాహన కల్పించిడమైనది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధి గౌరవ నియులైన శ్రీ అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, దేవాదాయ, గృహ మరియు న్యాయ శాఖా మాత్యులు, శ్రీ లచ్చిరాం భూక్య, ఐ.అర్.యస్.యం.ఇ, వి.సి & యం.డి యస్.సి. కార్పొరేషన్, హైదరాబాదు గారు, యం. ప్రశాంతి జిల్లా కల్లెక్టరు/ చైర్మన్, అప్పల గణేష్ చక్రవర్తి మున్సిపల్ చైర్మన్, నిర్మల్, రైతు సమన్వయ జిల్లా అధ్యక్షులు TRS, మరియు శ్రీ బి.మాణిక్ రావు, కార్యనిర్వాహక సంచాలకులు యస్.సి. కార్పొరేషన్, నిర్మల్ గారు, నైపుణ్యత పై శిక్షణను యిచ్చే (NAC, NITHM, APOLLO Medskills, KELTRON, IHM & NSIC) నిపుణులు జిల్లా అధికారులు మరియు సుమారు 1700 మంది యస్.సి. యువతీ యువకులు పాల్గోనారు.

ఈ కార్యక్రమములో పాల్గొన వక్తలు యస్.సి. కార్పొరేషన్ మరియు ప్రవేట్ సంస్థలు కలసి నిర్వహిస్తున కోర్సుల ఉపయోగించు కోవాలని యస్.సి. యువతీ యువకులకు కోరడమైనది. శ్రీ అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి ప్రసంగిస్తూ, తెలంగాణా లో యువతీ యువకులు తమ నైపుణ్యతను భారతీయ దేశానికి అందించి, బంగారు తెలంగాణా సాదించాలని తెలియచేసినారు. శ్రీ లచ్చిరాం భూక్య వి.సి & యం.డి యస్.సి. కార్పొరేషన్, హైదరాబాదు గారు యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యస్.సి. కార్పొరేషన్ వివిధ శిక్షణ సంస్థలతో ఒడంబడిక చేసుకొని, ప్రస్తుతం అధిక డిమాండ్ యున్న కోర్సులను దళిత యువతకు అందించు చున్నదని తెలియచేసినారు, యస్.సి. కార్పొరేషన్ నిర్మల్ ఆద్వర్యంలో చక్కని కార్యక్రమము నిర్వహించినారని హర్షం వ్యక్తం చేశారు, జిల్లా కల్లెక్టర్ శ్రీమతి యం.ప్రశాంతి, ఐఏఎస్ గారు, ప్రసంగిస్తూ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమతమ కాళ్ళపై నిలబడేటట్లు చేసుకోవలసినదిగా కోరినారు.

ఈ కార్యక్రమములో జిల్లాలోని నిరుద్యోగ యువత దాదాపు 1700 మంది హాజరయి, (785) మంది వివిధ రంగాలలో శిక్షణ తిసుకోవడానికి తమ పేర్లను నమోదు చేసుకొన్నారు.